## జియో యూజర్లకు గుడ్ న్యూస్..
## 18నెలల పాటు ఆ సేవలు ఫ్రీ

జియో తమ యూజర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. జియో, గూగుల్ భాగస్వా మ్యంతో ఉచితంగా 18 నెలల పాటు రూ.35వేలు విలువ చేసే గూగుల్ ఏఐ ప్రో సేవలను అందించనుంది. ఈ ప్లాన్ లో జెమిని 2.5 ప్రో, ఇమేజ్ వీడియో క్రియేషన్ టూల్స్, నోట్ బుక్ ఎల్ఎం మరియు 2టీబీ క్లౌడ్ స్టోరేజ్ లభించను న్నాయి. అయితే ఈ ఆఫర్ లో కొన్ని కండిషన్స్ కూడా ఉన్నాయి. మొదట ఈ ప్లాన్ కేవలం 18 నుండి 25ఏళ్ల మధ్య గల జియో 5జీ యూజర్లకు అందించనున్నారు. తరవాత దీనిని విస్తరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారతీలు అందరికీ ఏఐ సేవలను అందించడమే లక్ష్యంగా దీనిని తీసుకువచ్చినట్టు జియో, గూగుల్ ప్రకటించాయి.



ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 1 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






# ఎకరానికి రూ.10 వేలు

**ఇల్లు మునిగితే రూ.15 వేలు.. పూర్తిగా కూలితే ఇందిరమ్మ ఇల్లు**
**పశువులు చనిపోతే రూ.50 వేలు.. జీవాలకు రూ.5 వేల చొప్పున..**

- మోంథా తుపాను బాధిత రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ
- వరంగల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- 12 జిల్లాల్లో మోంథా తుపాను ప్రభావం ఉందన్న సీఎం
- వరద నష్టంపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశం
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక
- శాఖల మధ్య సమన్వయం లేకనే సమస్యలు
- హనుమకొండ కలెక్టరేట్ సమీక్షలో ముఖ్యమంత్రి

హైదరాబాద్

రాష్ట్రంలో మోంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులు, ప్రజలను ఆదుకుంటామని, ఎవరూ అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 12 జిల్లాల్లో తుపాను ప్రభావం ఉందని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇస్తామని ప్రకటించారు. వరదల్లో ఇల్లు మునిగిన వారికి రూ.15 వేలు, పూర్తిగా కూలిపోతే ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్లు, అధికారులతో కలిసి నగరంలోని వరద ప్రభావిత కాలనీలు సమ్మయ్యనగర్, పోతననగర్, రంగంపేటలో పర్యటించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణారావుతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత 12 జిల్లాల కలెక్టర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుపాను ప్రభావంపై వెంటనే పూర్తిస్థాయి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. 'రాష్ట్రంలో 12 జిల్లాల్లో మోంథా తుపాను ప్రభావం ఉంది. ఏడు జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు అక్కడి కలెక్టర్లతో సత్వరం సమీక్షలు నిర్వహించి - మిగతా2లో



## మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు

- అంతర్జాతీయ ఆర్య మహా సమ్మేళన్‌లో మోదీ
- డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు
- ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు
- సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు'

3




## ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి

- ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకుండా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఒకసారి నిషేధం విధించారు
- దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల పరిస్థితి తలెత్తడానికి బీజేపీ-ఆర్ఎస్ఎస్ కారణం
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే


## మంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారం

**విమానాశ్రయం నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు సీఎం రేవంత్**




హైదరాబాద్

మాజీ క్రికెటర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజహరుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇంగ్లిష్ లో అల్లా సాక్షిగా అజహరుద్దీన్ ప్రమాణం చేశారు. ఉదయం 12:26 నిమిషాలకు ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఐదు నిమిషాల్లో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముంబై నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చి అక్కడి నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు వచ్చారు. అజారుద్దీన్ - మిగతా2లో



## ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్.. 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు
- వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి
- ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం

3

## మీ తీర్పు తెలంగాణ గోస తీర్చాలి!



- అలాంటి వ్యక్తిని గెలిపిస్తే అందరినీ బెదిరిస్తారు..
- జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఓటెయ్యాలి:
- కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి
- రెండేళ్లలో ఒక్కరికైనా మేలు జరిగిందా?
- షేక్‌పేట రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన నవీన్‌యాదవ్ ఓ ఆకురౌడీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడే అందరినీ భయపెడుతున్న ఆయన్ను పొరపాటున గెలిపిస్తే.. టీస్టాల్ వాళ్లు సహా అందరినీ బెదిరిస్తారని చెప్పారు. అతను ఎమ్మెల్యే అయితే ఎంతో ప్రమాదకరమన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు తెలివిగా ఆలోచించి, ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మజ్లిస్ పార్టీకి చెందిన పలువురు నేతలు శుక్రవారం బీఆర్ఎసలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో, షేక్‌పేటలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజల్ని బెదిరిస్తున్నారని, వారికి ఎవరూ - మిగతా2లో



## మరమ్మతులు లేక రోడ్లు నీళ్లపాలు

- ఈ వానాకాలంలో వర్షాలతో రోడ్లకు రూ.1,543 కోట్ల నష్టం
- భారీగా ధ్వంసమైన రోడ్లు
- గత నెల నష్టం నుంచి తేరుకునేలోపే తుపాను విలయం
- ఒక్కరోజులోనే రూ.241 కి.మీ. మేర రోడ్లకు నష్టం
- పునరుద్ధరించాలంటే రూ.265 కోట్లు అవసరమని తేల్చిన అధికారులు
- కేంద్ర సాయం కోసం ఎదురుచూపులు

హైదరాబాద్

అసలే నిధులు లేక రోడ్ల నిర్వహణ అధ్వానంగా మారిన తరుణంలో... భారీ వర్షాలు రోడ్లను తీవ్రంగా దెబ్బతీశాయి. కొన్నేళ్లుగా మరమ్మతులు లేక రోడ్ల తారుపూత బలహీనంగా మారటంతో, భారీ వర్షాలకు కొట్టుకుపోతున్నాయి.ఈ వానాకాలంలో ఇప్పటి వరకు కురిసిన భారీ వర్షాలతో రోడ్లకు - మిగతా2లో

# అభివృద్ధిని గెలిపించాలి



- కంటోన్మెంట్‌లో 4 వేల కోట్లతో పనులు చేపట్టాం
- జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే అదే తరహాలో అభివృద్ధి చేస్తాం
- పీజేఆర్ మరణిస్తే ఆ కుటుంబంపై పోటీ పెట్టారు
- దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్సే
- వారి మోసంతో ఇల్లిల్లు తిరుగుతున్న సొంత చెల్లెలు
- కార్పెట్ బాంబింగ్ చేయడానికి బీజేపీ జాగీరా?
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టే బాధ్యత నాది
- అజార్ ఓడినా.. మాట ప్రకారం మంత్రిని చేశా
- జూబ్లీహిల్స్‌లో రోడ్డు షోలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ/ యూసుఫ్‌గూడ/ బంజారాహిల్స్

ఎన్నికల్లో చూడాల్సింది సెంటిమెంట్‌ను కాదని, అభివృద్ధిని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మాగంటి గోపీనాథ్ కుటుంబంపై తనకు సానుభూతి ఉందని, అయితే మూడుసార్లు గెలిస్తే జరగని అభివృద్ధి.. నాలుగోసారి గెలిస్తే జరుగుతుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే - మిగతా2లో

# పాలకుల మోసాలపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారకై ప్రజా సంస్కృతిని , కళారూపాలను విస్తృత పరుస్తాం...

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య

**భువనగిరి, అక్టోబర్ 31( ప్రభాత సూర్య ):** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై , మనువాద సంస్కృతిపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారంకై ప్రజా సంస్కృతిని , ప్రజా కళలను విస్తృత పరుస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగ కార్యకర్తల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడుతూ నాటి ప్రజా కళలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని కూలీ, భూమి, వివక్షత లాంటి సమస్యల పైన ప్రజలను కదిలించి పోరాటాల్లో ముందు నడిపినాయని అన్నారు. నేటి సమాజంలో నూతన ఆర్థిక విధానాలతో, సనాతన పద్ధతులతో పాలకులు, విమర్శించారు. ఆ మోసాలపై ప్రజలు తిరుగుబాటు చేయకుండా సనాతన ధర్మం పేరుతో అణచివేస్తున్నారని, మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ విధానాలకు, పాలకుల మోసాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించడానికి ప్రజా సంస్కృతిని, ప్రజా కలలను ముందుకు తీసుకపోయి పోరాడుతామని అందుకు వ్యవసాయ కూలీలు, కార్మికులు సంఘటితంగా ఐక్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర బాధ్యులు జి. రాములు మాట్లాడుతూ ప్రజా కలలు సంస్కృతి మానవుని దైనందిన జీవితంలో వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. నాటి సంస్కృతిని నేటి పాలకులు కలుషితం చేసి మూడ విశ్వాసాల వైపు ప్రజల్ని మళ్లిస్తున్నారని విమర్శించారు. అనేక దేశాలు చైతన్యవంతంతో నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని అభివృద్ధి చెందుతుంటే నేటి పాలక బిజెపి దేశంలోని ప్రజలను మూడవ విశ్వాసల వైపు నెడుతున్నారని అన్నారు. ఈ సనాతన సంస్కృతికి ప్రత్యామ్నాయంగా ప్రజా సంస్కృతిని, ప్రజా సంస్కృతిని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ నవంబర్ 3, 4 తేదీలలో హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రంలో భూమి, కూలీ, ఉపాధి సమస్యలు పెద్ద ఎత్తున ఉన్నాయని వాటిపై చర్చించి నవంబర్, డిసెంబర్, జనవరి మాసాలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో



పోరాటాలను రూపొందించి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రామారావును కాంగ్రెస్ గుండాలు చంపడాన్ని సంఘం రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి మృతికి అంగం రాష్ట్ర కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, జిల్లాలకు సంబంధించిన పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, మల్లేశం, పాండు, ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ యాదవ సంఘం భవన్ లో సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

యాదవుల సదర్ ఉత్సవ సమితి అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్

**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా కేంద్రంలోని 02/11/2025 ఆదివారం.ఎన్జీ కాలేజ్ మైదానంలో యాదవుల సదర్ ఉత్సవ సమితి అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో యాదవుల సదర్ సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు యాదవ సంఘం గౌరవ పెద్దలతో కలిసి గాంధీనగర్ యాదవసంఘం భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందంగా అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ ఆడటం ఈ పండుగలో ముఖ్యమైన ఆచారం. యాదవ సోదరులు అందరూ ఐక్యమత్యంగా అన్ని నియోజకవర్గాల నుండి అత్యధిక సంఖ్యలో కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా భారీగా తరలివచ్చి సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ సదర్ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా హర్యానా నుండి తెప్పించిన దున్నరాజులు పద్మశ్రీ అవార్డు గెలుచుకున్న గోల్ టూ భజరంగి, షేహెంష, కోహినూర్ దున్న రాజులు ప్రత్యేక ఆకర్షణంగా ఉండనున్నాయి. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం ట్రస్ట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, ట్రస్టు సలహాదారులు గుండెబోయిన లింగయ్య యాదవ్, అఖిల భారత యాదవ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్,అల్లి చంద్రయ్య యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, నాగరాజు యాదవ్,సుంకరబోయిన శివ యాదవ్,



గుండెబోయిన రఘు యాదవ్, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, బొడ్డు సాయి యాదవ్,మొదాల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురంలో యాదవుల సమావేశం

-పలు కమిటీలకు నూతన కార్యవర్గం ఎన్నిక

**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య :**చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో యాదవ సంఘం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోపాలకృష్ణ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన కార్యవర్గంతో పాటు, గ్రామంలో శ్రీమల్లికార్జున దేవస్థానం గుడి నిర్మాణం కొరకు నూతన కార్యవర్గాన్ని, త్వరలో నిర్వహించబోయే సదర్ ఉత్సవానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ గోపాలకృష్ణ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులుగా చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఈడ్డుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సాగర్ల వినయ్ యాదవ్, కోశాధికారిగా ఈడ్డుల ఇంద్రసేన యాదవ్,కార్యవర్గ సభ్యులుగా బోయిని గోపాల్ యాదవ్,ఈడ్డుల నరేష్ యాదవ్,గోపనగోని నాగేష్ యాదవ్ , గొలుసుల శ్రీశైలం యాదవ్, కసరగొని శివ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి గుడి నిర్మాణ నిర్వహణ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఈడ్డుల విజయ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బోయిని వెంకటేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ఈడ్డుల రాంప్రసాద్ యాదవ్, కోశాధికారిగా కొత్త మహేష్ యాదవ్,కార్యవర్గ సభ్యులుగా ఈడ్డుల ఎర్రయ్య యాదవ్, గోపి లింగస్వామి యాదవ్, ఈడ్డుల మురళి యాదవ్,ఈడ్డుల గణేష్ యాదవ్,చింతల మల్లేష్ యాదవ్,మాసిన మల్లికార్జున్ యాదవ్ , బోయని రాము యాదవ్, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఈడ్డుల కేశవులు యాదవ్, నిర్వాహ కమిటీ సభ్యులుగా ఈడ్డుల ఇంద్రసేనా యాదవ్,ఈడ్డుల రంజిత్ యాదవ్,ఈడ్డుల రాజేష్ యాదవ్,కసరగొని శివ యాదవ్,కొత్త మహేష్ యాదవ్,బోయిని రాము యాదవ్,ఈడ్డుల నరేష్ యాదవ్,పెంబల్ల శ్రీకాంత్ యాదవ్, సాగర్ల వినయ్ యాదవ్,బోయిని హరీష్ యాదవ్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఈడ్డుల సురేష్ యాదవ్,పెద్ద గొల్ల గోపి



లక్ష్మయ్య యాదవ్, ఈడ్డుల ఎర్రయ్య యాదవ్,గోపనగోని పర్వతాలు యాదవ్, ఈడ్డుల ఆగయ్య యాదవ్, నార్లకొండ మాసయ్య యాదవ్,ఈడ్డుల హరి ప్రసాద్ యాదవ్, బోయిని లింగస్వామి యాదవ్, ఈడ్డుల వెంకటేశం యాదవ్,ఈడ్డుల మస్తాన్ బాబు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంకుస్థాపన..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లలో 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యూజీడీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచైమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యూ జి డి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది ,



నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఏం హరిశంకర్, డి జి ఏం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండలో పనస టిఫిన్ సెంటర్ ప్రారంభం



**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలో రామగిరి కేంద్రం, పుల్లారెడ్డి స్వీటు షాప్ ఎదురుగా శుక్రవారం పనస టిఫిన్ సెంటర్ ను మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బ గొని రమేష్ గౌడ్,, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, శంకర్ గౌడులు ప్రారంభించి మాట్లాడారు. నల్గొండ పట్టణంలో రుచికరమైన, నాణ్యమైన, వివిధ రకాల అల్పాహారాలు పూరి, దోష,, బోండాలు, ఉప్మా మొదలగు ఆహార పదార్థాలను పనస టిఫిన్ సెంటర్లో నూతనంగా నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ప్రస్తుత అయ్యప్ప,, హనుమాన్,, శివ స్వాములకు ప్రత్యేక టి,, టిఫిన్లు,, ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వివిధ రకాల మాలలు ధరించిన స్వాములు, పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,, హాలియా మార్కెట్ మాజీ చైర్మన్ ఆకునూరి నారాయణ,, మాతంగి సుభాష్,, జే కే రాజు,, కుటుంబ సభ్యులు,, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
-కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య :**మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనములో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బువెంకటయ్య మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని అన్నారు. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, రాజీవ్ స్మారక ఆర్గనైజర్ సెక్రటరీ నల్ల నరసింహ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోయ వెంకట్, ఓ బి సి పట్టణ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,ఐ ఎన్ టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి, మాజీ శాదిఖాన చైర్మన్ మహమ్మద్ ఎజాజ్ భాయ్, చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు మాదిని గోపాల్,జవహర్ బాల్ మంత్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగొని రమేష్ గౌడ్, ఐ ఎన్ టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊదరి యాదయ్య, 20 వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేష్ గౌడ్, నిమ్మల ప్రభాకర్, ఆదిమూల శంకర్, ఎన్ఎస్యుఐ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు కానుగు మధు తదితరులు పాల్గొన్నారు.

## పెరుమళ్ళ కుమారి పదవి విరమణ మహోత్సవం



**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా టిఎన్జీవోస్ భవనము నందు నల్గొండ జిల్లా డిఆర్డిఏ డిపార్ట్మెంట్ నందు సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తూ శ్రీమతి పెరమళ్ళ కుమారి శుక్రవారం పదవి విరమణ సన్మాన నిర్వహించడం జరిగింది. 33 సంవత్సరాలుగా అనేక పదవులు నిర్వహిస్తూ బాధ్యతా యుతంగా ఎన్నో సేవలు చేయడం జరిగిందని తెలిపారు.ఉద్యోగ విరమణ పొందుతున్న పెరమళ్ళ కుమారి గారు మాట్లాడుతూ ఈనాడు ఉద్యోగం విరమణ అనేది ఉద్యోగానికి కానీ నేను చేసే సామాజిక సేవా కార్యక్రమాలు కాదు భవిష్యత్తులో మరెన్నో సామాజిక ఉద్యమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, డిఆర్డిఏ నల్గొండ జిల్లా పిడి రాజశేఖర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ఎం.ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న జాతీయ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ వార్డెన్ జానీమియా నాయకులు ఏమి ఎఫ్ జాతీయా నాయకులు మేడే రాజు అడ్వకేట్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ సంఘ నాయకులు సలహాదారులు కందుల విజయ్ కుమార్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ నాయక్ బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గపు సతీష్ కుమార్ ఆశిష్ శ్రీకాంత్ మరియు ఉద్యోగస్తులు,, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం .

పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ లోక్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి ఏం ఆర్ ఎఫ్ చెక్ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని తెలిపారు. .కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మంజూరి అయినవి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు .అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు , బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

-సామాజిక కార్యకర్త చినుకని యువరాజు



**చౌటుప్పల్. అక్టోబర్ 31. ప్రభాత సూర్య** :భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులార్పించారు.ఈ కార్యక్రమానికి సామజిక కార్యకర్త చినుకని యువరాజు పాల్గొని మాట్లాడుతూ.. రాజ్యాల విలీనంలో ఆయన చూపిన దౌత్య చతురత ధైర్యం దేశంపై ఉన్న నిస్వార్థ ప్రేమ కారణంగా ఆయనను భారత ఐక్యత శిల్పి అని ఉక్కుమనిషి అని స్మరిస్తారని తెలిపారు. భారత పరిపాలన సుపరిపాలన వ్యవస్థకు మూల స్తంభంగా ఉంటుందని అన్నారు.ఆయన చూపిన ఐక్యత, కర్తవ్య బోధ, ధైర్య సాహస మార్గంలో నడవడం ద్వారా నిజమైన దేశభక్తిని చూపగలరని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కత్తుల జైపాల్,శిక్షణ కేంద్ర నిర్వాహకురాలు బోడ శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణకు విముక్తి కల్పించిన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31:** దేశానికి 1947 ఆగస్టు అర్ధరాత్రి స్వతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం సర్దార్ వల్లభాయ్ పటేల్ విముక్తి కల్పించాడని, తెలంగాణలో నైజాం పాలనను తుదముట్టించి తెలంగాణ ప్రజలకు బానిస సంకెళ్లను తెంచి స్వతంత్రాన్ని సిద్ధింపచేసిన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేలని అందుకే ఆయన జయంతిని ఏక్తా దివస్ పేరుతో భారతదేశం ముక్తకంఠంతో కొనియాడుతోందని శ్రీధర్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి దేవులపల్లి శివాజీ విగ్రహం వరకు ఏక్తా దివస్ పేరుతో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వజయంతిని పురస్కరించుకొని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, విద్యార్థులతో కలిసి 2కె రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నవాబు పాలనలో తెలంగాణలో ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణలో నవాబుల పరిపాలన ఎంతో దుర్మార్గంగా కొనసాగిందని, ప్రజలపై అనేక దాడులు చేస్తూ మాన,ప్రాణాలను దోచారని ఆయన తెలిపారు. ఈ బాధలను భరించలేక తెలంగాణలోని ప్రజలు నవాబులపై తిరుగుబాటు ఎగురవేశారని, తెలంగాణలో రజాకార్ల పోరాటం కొనసాగిందని ఎంతోమంది ప్రజల ప్రాణాలు నవాబులు బలిగొన్నారని అన్నారు. అయితే తెలంగాణలో నవాబుల అరాచక పాలనను చూసిన అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణలోని నైజాం పైకి సైన్యాన్ని పంపి తెలంగాణకు విముక్తి గావించారని ఆయన తెలిపారు. అందుకే అంతటి మహానుభావుని జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఏక్తా దివస్ పేరుతో ఆయన 150వ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా నిర్వహిస్తున్న గుజరాత్ హస్తకళా ఉత్పత్తులు అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బండిని చీరలు, పటోళ్ల చీరలు, కార్పెట్స్, తోలు బెల్టులు , బ్యాగ్లు, మరెన్నో ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. ఈరోజు శ్రీకాకుళం నుండి విచ్చేసిన నాట్య గురువులు శ్రీమతి శైలజ శిష్య బృందం మూషిక వాహన, వాణి గణపతి, పుష్పాంజలి, శివోహం, కదిలే నర్సింహుడు, జయ జనార్ధన, ఆత్మరామా, వందేహం, భావములోన, ఓం సర్వాణి, గోవిందనామాలు, అదిగో అల్లదిగో, లలిత హారతి, కొలువైతివరంగశాయి అంశాలను తేజేశ్వర్ రావు, కీర్తన, డింపుల్ , పూజిత, , విమల, త్రయంతీ, ప్రణవి, హామాన్య మలర్, ఢిల్లేశ్వరి, గుణీశ, ధన్విక, అంజనా శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రతి ఒక్కరు పట్టణాభివృద్ధిలో భాగస్తులు కావాలి

-మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి




**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య :** పి.ఎం.ఏ.వై 2.0 ప్రారంభించి విజయవంతంగా సంవత్సరము పూర్తి చేసుకున్నందున సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ వారి సెప్టెంబర్ -అక్టోబర్ హౌసింగ్ మంత్స్ గా ప్రకటించి పిఎంఏవై 2.0 యొక్క ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి అన్నారు.లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం,ఈ పథకం పై అవగాహన కల్పించవలసినదిగా ప్రతి ఒకరు ఇంటిని కలిగి ఉండి, పట్టణ అభివృద్ధి లో భాగస్తులు కావాలని తెలిపారు. వార్డుల వారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . పిఎంఏవై 2.లోనే భాగంగా అంగీకార్ - 2025 ద్వారా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్నారు పీఎం సూర్యాఘర్ యోజన కు అర్హులు అవుతారని తెలియచేసినారు.పిఎం ఏవై ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే బ్యాంక్ ఋణాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీధర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ దీప ,టీఎంసీ కవిత, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొనారు.


# రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవ వేడుకలు

విద్యార్థుల నృత్య ప్రదర్శన చూపర్లను ఆకట్టుకున్నాయి
జాతీయస్థాయి వేడుకలలో పాల్గొనడం
మా పాఠశాలకు గర్వకారణం
నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31(ప్రభాత సూర్య) :** రాష్ట్రపతి భవన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొని "ఐక్యతలో వైవిధ్యం" అనే అంశంపై అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసి అందరి హృదయాలను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జయప్రకాశ్ నారాయణ హాజరై, తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో విద్యార్థులను ప్రేరేపించారు. అలాగే రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజినీ ప్రియ హాజరై, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ప్రతిభను అభినందించారు. నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇలాంటి జాతీయ స్థాయి వేడుకల్లో మా విద్యార్థులు పాల్గొనడం మా పాఠశాలకు గర్వకారణం" అని తెలిపారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్ఫూర్తితో, ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యతా వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు విజయం కోసం జోరుగా ప్రచారం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిమాగంటి సునీత గోపీనాథ్ భారీ విజయం సాధించాలని జూబ్లీహిల్స్ ఇంటింటి కీ ప్రచారంలో భాగంగా ఓటర్ల కి శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపురాజు శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు . ముఖ్య క్యాంపెయినర్ లు గా వచ్చిన జనగామ ఎం ఎల్ ఏ పల్లా రాజేశ్వరరెడ్డి, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి లక్ష్మారెడ్డి లతో తోపాటు మాజీ కార్పొరేటర్ రంగారావు,పారునంది శ్రీకాంత్, సగ్గం బిక్షపతి నేత, తదితర శేరిలింగంపల్లి నాయకులు ఇంటింటికీ వెళ్లి పాదయాత్ర ద్వారా ప్రజలకు పాంప్లెట్‌లు పంపిణీ చేస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మరోసారి విజయం సాధించాలి అని, బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ భవిష్యత్తు అని కారు గుర్తుకే ఓటు వేయండి అని ఓటర్లను అభ్యర్థించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-నవంబర్ 02 లక్కారం సాన్ జాన్ పాఠశాలలో....
-మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని సాన్ జాన్ పాఠశాలలో నవంబర్ 2వ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నవంబర్ 2 ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకుని వచ్చి వైద్యులను సంప్రదించాలని వారు తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య :** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య ఆవిష్కరించి మాట్లాడుతూ... 1920 అక్టోబర్ 31వ ముంబైనగరంలో వెట్టి చాకిరి విముక్తి కోసం 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కావాలని ఆనాడు లాలాలజపతిరాయ్ లాల్, బహదూర్ శాస్త్రి, జవహర్లాల్ నెహ్రూ లు యూనియన్ ను ఆరోజు స్థాపించారన్నారు. గత పది సంవత్సరాలలో ఇండియా ప్రభుత్వంలో ఆనాడు స్థాపించుకున్న 44 లేబర్ కోడ్లను ఇప్పుడున్న పాలకవర్గం నాలుగు లేబర్ కోడ్ లుగా చేశారన్నారు. దానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సిపిఐ మున్సిపల్ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఎస్సే రెహమాన్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరు రాములు, కొక్కు సైదులు,యాదయ్య, ఈశ్వర్, ఎర్ర యాదయ్య, రోడ్డి నరసింహ, మంకులు బద్రి,యాదయ్య, కొండే స్వామి,రాచకొండ రాములు,స్వామి, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ... ఐక్యమత్యమే మహాబలం....







**మాదాపూర్ ప్రభాత సూర్య :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా శుక్రవారం నాలెడ్జ్ సిటీలోని టీ హబ్ వద్ద రన్ ఫర్ యూనిటీ పేరిట నిర్వహించిన 2కే రన్‌ను మాదాపూర్ డీసీపీ రితీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఐక్యమత్యమే మహా బలమన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవలన్నారు. రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో సాగిన ఈ రన్‌లో ఔత్సాహికులు 600ల మంది పాల్గొనగా, మాదాపూర్ జోన్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు విడుదలకై బిఆర్ఎస్వీ అధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ముట్టడి-

బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున




**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క పిలుపు తో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల వద్ద బిఆర్ఎస్వీ కార్యకర్తలు విద్యార్థులు ధర్న కార్యక్రమం చెపట్టడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టు వాళ్ళకు బిల్లులను విడుదల చేసింది కానీ 20లక్షల పైచిలుకు చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్ బిల్లులు విడుదల చేయడం లేదు దీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు ఉన్నత చదువులు కోసం వెళ్ళడానికి కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తం అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టు పెట్టి సర్టిఫికేట్స్ తీసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది చరిత్రలో మొదటిసారి కాలేజీ యజమాన్యాలు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని కదిలించి సచివాలయన్ని ముట్టడి చేస్తాం ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి అబినయ్ , అంబటి ప్రణీత్, జెట్టి శివ ప్రసాద్,నోముల క్రాంతి, లక్ష్మణ్, బాలాజీ, టోని, భాస్కర్.. పెద్ద ఎత్తున బిఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెదిరిన ఛాంబర్...కుదరని రాజ'కీయం'

-సామాజిక వేత్త, విశ్లేషకులు
లోడిగ వెంకన్నయాదవ్ ఖమ్మం

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** ఖమ్మం నగర వ్యాపార సమూహంతో కూడి వ్యాపార వేత్తల సమస్యలకు వేదిక గా వర్తకసంఘం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుంది. అయితే రాజకీయంలో క్రియా శీలకంగా ఉండే వ్యక్తులు సంఘం లో పనిచేస్తున్నప్పుడు వారు ఉన్న రాజకీయపార్టీ ప్రభావితం చేయడం సహజం. కాని ఈ సారి ఛాంబర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పలానా పార్టీకి సంబంధిత వ్యక్తులు అని చెప్పుకొనే పరిస్థితి లేకపోవడం విచిత్రం. అధికార పార్టీ సైతం నాయకులు ఫలనా వారు మావారు అని చెప్పుకొనే సహసం చేయడంలేదు. దీనికి గల బలమైన కారణాలు ఏమిటి..? మంత్రి తుమ్మలే స్వయంగా ఈ ఎన్నికలు నాకు సంబంధం లేదు అని నాపేరు ఎవరైనా ఈ ఎన్నికల్లో వాడుకుంటే చర్యలు తప్పవు అని ప్రెస్ నోట్ ద్వారా చెప్పడం ఛాంబర్ ఎన్నికలను ఏస్తాయి కి తీసుకుని వెళ్ళాయో అర్థం చేసుకొనవచ్చు. రాజకీయ పార్టీలు సైతం ముఖ్యంగా అధికార పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం వెనుక దారితీసిన పరిస్థితులను ఒక సారి విశ్లేషిద్దాం.

లిఛాంబర్ ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులుగా పోటీ చేసింది ముగ్గురు. ఒకరు మేళ్ళ చెరువు వెంకటేశ్వర్లు కురివెళ్ళ ప్రవీణ్ కొదుమూరి మధుసూదన్ రావు(మధు).మధు రెండు పర్యాయాలు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందగా మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు ఛాంబర్ లో పనిచేసిన అనుభవం ఉంది. కురివెళ్ళ ప్రవీణ్ మొదటి సారి గా పోటీ చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇదంతా సాదారణ అంశంగా చెప్పుకొనేలా లేకండా రాజకీయ రంగు పులుముకొంది. ఇది ఖమ్మం నియోజకవర్గంలో ప్రదానమైన ఎన్నిక.నగర ప్రముఖులు ఉన్న ఛాంబర్ ఎన్నిక లైనప్పటికి చివరకు తుమ్మల ఈ ఎన్నికలు నాకు సంభందం లేదు అని చెప్పుకొనే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే తనచుట్టూ ఉన్న వారు తలోదారిలో తుమ్మల పరిధి దాటి ఈ ఎన్నికల్లో సొంత నిర్ణయం తీసుకొనడం ప్రధాన కారణం. సంపన్నులతో కూడిన ప్రదాన కులం ఆర్యవైశ్య కమ్యునిటి చేతిలో ఛాంబర్ ఉంటూ వస్తుంది.ఆర్థిక లావాదేవీలు తమ వ్యాపారాలు లాభనష్టాలకు ఇతరుల జోక్యం లేకుండా వారి సమస్యల పరిష్కారానికి ఛాంబర్ ప్రధాన వేదికగా ఉంటు అవసరం వచ్చినప్పుడు అధికారంలో ఉన్నవారితో అనుసందానంగా పని చేస్తూ ఉంటు వ్యాపార సమస్యలను పరిష్కారం చేసుకొనటం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత ఎన్నికల సమయంలో మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు కురివెళ్ళ ప్రవీణ్ తుమ్మలను ఓడించడానికి తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఇప్పుడు పోటీచేస్తున్న ఈ ఇరువురి వెంట తుమ్మల ప్రదాన అనుచరులు చేరడం తుమ్మలకు రుచించటం లేదు. తుమ్మల కొరకు గాంధీ చౌక్ లో ఎన్నికల సమయంలో ధైర్యంగా తన సర్వంఒడ్డి పనిచేసిన తుమ్మల విధేయుడు కొదుమూరు మధుని ఓడించడానికి తుమ్మల అనుచరులు వీరవిధేయులు పనిచేస్తు సొంతనిర్ణయాలతో మసులుకొనడం తుమ్మలను ఇరకాటంలో నెట్టింది. సమస్యను పరిష్కరించవలిసిన తుమ్మల తనయుడు తన తండ్రిని ఓడించిన శత్రువులతో మీరు మద్దతుగా తిరగం ఏమిటి అని వారిని అనకపోగా కొదుమూరి మధు కి అనుకూలంగా మధు గెలుపుకు కావలిసి పరిస్థితులను చక్కదిద్దక పోవడం శోచనీయం. వ్యసాయ మార్కెట్ తో పాటు ఇతరవ్యాపార రంగంలో సంబందాలతో నగరంలో పేరుండి తుమ్మల ప్రధాన అనుచరులుగా చలామణి అవుతున్న కొందరు గాంధి చౌక్ ను ఒక అడ్డాగా చేసుకొని పనిచేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు తో తుమ్మల తనయుడిని ప్రభావితం చేసి రాజకీయాలు చేస్తున్నట్టుగా గాంధీ చౌక్ గుసగుసలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తు రాజకీయ ప్రణాలికలు లేకపోవడం 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తు వ్యూహాలను రచించకుండా ఎన్నికల సమయంలో కుల సంఘాలు కావాలి. ఇలాంటి అప్పుడు కుల సంఘాలకు మేము దూరం అనడం ఎవరి ఇష్టానుసారం వారిని వదిలేయడం వలన భవిషత్ రాజకీయ పరిణామాలు మన చేతిలో ఎలా ఉంటాయి అని కార్యకర్తలు వాపోతున్నారు.తుమ్మలకి పేదల సమస్యల పరిష్కారానికి పరిష్కార వారధి వేదిక లేకుండా ఉంది.తుమ్మల తనయుడు అప్పుడు అప్పుడు క్యాంపు కార్యాలయం నకు వస్తున్నా అనుచర గళం సందడి ప్రచార ఆర్భాటం తప్ప పేదవాడి కి నేరుగా పరిష్కారం దొరకడం లేదు.ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారం ఏమేరకు పూర్తి అయ్యాయో ఆ వార్డు కౌన్సిలర్ కూడా తెలియడం లేదు. బాబు చుట్టు భజనపరులు ఎక్కువ మంది చేరి ఖమ్మం పట్టణ వాట్సాప్ ప్రచారం తప్ప పేదవాడికి ఒరిగేది ఏమి లేదు అనే భావన నగరంలో ఉంది.తమ్ముల నేరుగా పర్యవేక్షణ చేయకపోతే ఖమ్మం పట్టణం తుమ్మల చేజారిపోతుంది అనే మాటలు నాయకుల నోట అధికంగా వినిపిస్తుంది. నాయకులు ఇలా అనుకోటానికి మరో కారణం ఉంది. తుమ్మల అభివృద్ధి పక్కన పెడుతున్న నాయకులు



తుమ్మలను నమ్ముకొని ఉంటే ఎవరికి ఏమిచేశారు అనే గుసగుసలు తుమ్మలకు తీవ్ర నష్టం చేస్తుంది.సెంట్రల్ బ్యాంక్ ఆశించి ఖర్చు చేసుకుంటే నాకు దక్కింది ఏది జూబ్లీ క్లబ్ ఆశించి ముందుకు వెళ్ళితే నాకేమి చేశారు. గ్రంధాలయం సుడా భద్రాచలం పట్టణ ప్రముఖ దేవాలయం కమిటీలు రెండు సంవత్సరాలు గా ఖాళీగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటి వీరిని నమ్ముకొని పని చేస్తే చివరు దక్కిందేమిటి ఛాంబర్ ఎన్నికలు వస్తే నమ్ముకున్న వారికి పనిచేయరా.... అని తుమ్మల అనుచరులు సమావేశం అయి మాట్లాడుకొన్నట్లుగా తెలుస్తోంది.ఈ కారణంగా తుమ్మల అభివృద్ధి మంత్రం ప్రక్కకు వెళ్ళుతుంది.ఇట్టి విషయాలు గ్రౌండ్ లెవల్ లో పలు అంశాలు తుమ్మల దృష్టి కి తీసుకెళ్ళటానికి పలుమార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకలేదని మాట్లాడటానికి గండుగులపల్లి వెళ్ళిన లాభం లేకపోయంది అని వాపోయారు. ఒక వేళ్ళ ఏకారణంచేతనైనా మధు ఓడితే తుమ్మల అనుచరులు ఓడించారు అనే అపకీర్తి తుమ్మల మూటకట్టుకుంటారు. ఛాంబర్ ఎన్నికలు దీని తర్వత పరిణామాలు భవిషత్ రాజకీయాలు చక్కదిద్దటానికి తుమ్మలకు ఉపకరిస్తుంది అని ఆశిద్దాం.ఇకపై తుమ్మల ఖమ్మం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## నీళ్ల లింగస్వామి గౌడ్ ని పరామర్శించిన

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 31( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నీళ్ల లింగస్వామి గౌడ్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శుక్రవారం వారి నివాసంలో లింగస్వామి గౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో అందె యాదయ్య, చిలువేరు అంజయ్య, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, రిపోర్టర్ సింగం కృష్ణ, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## గర్దాసు చంద్రకళ కుటుంబాన్ని పరామర్శించిన

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 31( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గర్దాసు చంద్రకళ గత వారం అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అందే యాదయ్య యాదవ్, చిలువేరు పాల అంజయ్య, దూసరి వెంకటేశం గౌడ్,గునిగంటి రాజు గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పత్రికా విలేఖరి సింగం కృష్ణ, చిలివేరు శ్రీశైలం, బానోతు కిరణ్ నాయక్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భిన్నత్వంలో ఏకత్వంనికి కట్టుబడి ఉండాలి.

:సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 :** రాష్ట్రీయ ఏకతా దివాస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ 2కే రన్" ను ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయము నుండి ఐబీ వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ , సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ పోరాట పఠిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారున్నారు. వల్లభాయ్ పటేల్ రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ ఆయనకు "సర్ధార్" బిరుదును ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపఠిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి,



సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ, ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం గుజరాత్ లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎతైన 182 మీటర్ల విగ్రహాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ 2 రన్ లో సంగారెడ్డి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయవంతం చేయడం జరిగింది.

# కష్టాలలో విద్య విద్యార్థిని చేయూత కోసం ఎదురుచూపు

**మర్రిగూడ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన మర్రి పూజిత (డెంటల్ ద్వితీయ సంవత్సరం ) నల్గొండ జిల్లా కామినేని హాస్పిటల్ చదువుతున్నది. మరి పూజిత చిన్నతనంలోని తండ్రి మర్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు అయితే పూజిత తండ్రి మరణించినాడు నుండి నానమ్మ తాతయ్య సంరక్షణలోనే ఉంటుంది. రెండు సంవత్సరాల నీట్ పరీక్ష రాసి. ర్యాంక్ సాధించగా కామినేని ఆసుపత్రిలో డెంటల్ సిటు పొందినది. నానమ్మ తాతయ్య సంరక్షణలో ఉన్న ఈ నిరుపేద విద్యార్థినికి చదువు కోవడం కోసం డబ్బులేక కనీసం హాస్టల్ ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నది నానమ్మ తాతయ్య కాయ కష్టం చేస్తూ చదివిస్తున్నారు. ఇంతకాలం నెత్తుకొచ్చిన వారు పూజతకు కనీసం చదువుకు. హాస్టల్ ఫీజుకూడా కట్టలేని పరిస్థితి లో ఉన్నందున ఈ విద్యార్థిని



చాలా కష్టాలలో ఉన్నది. నిరుపేదైనా పూజిత చదువు ఆగిపోకుండా ఎవరైనా ఆదుకొని చదువుకోవట్టానికి ఆర్థిక సహాయం చేయుటకు చేయూత కోసం ఎదిరి చూస్తునది. మంచి మనసున్న దాతలు సహకరించగలరు

## వరద నీటి కాలువలో చెత్తను తొలగించాలి


-మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి



**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం 13వ వార్డు జయభూమి వెంచర్ నందు ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రా రెడ్డి శుక్రవారం పరిశీలించారు.వరద నీటితో కాలనీ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వరద నీటి కాలువలో చెత్తను తొలగించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

## పెండింగ్ నిధులను విడుదల పై హర్షం

మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి అనిల్



**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** 2022 నుండి పెండింగులో ఉన్న అంబేద్కర్ ఓవర్సీస్ కు 303 కోట్లు రిలీజ్ చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర మాలమహానాడు తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి అనిల్ పేర్కొన్నారు. శుక్రవారం నల్గొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిధులు విడుదల కావటం వలన విదేశీ విద్యకై పొరుగు దేశాలకు వెళ్లిన బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతో ఊరట కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. 2024 లో వెళ్లిన పిల్లలకు సగం ఫీజ్ మాత్రమే చెల్లించడం జరిగిందని వెంటనే మొత్తం ఫీజ్ చెల్లించి బడుగు బలహీన పిల్లలకు పూర్తిగా న్యాయం చేయాలని కోరారు.

## నల్గొండలో ఆర్వి టీవీఎస్ రెండవ వార్షికోత్సవం

ముఖ్యఅతిథిగా నల్గొండ ఆర్టీవో లావణ్య




**నల్గొండ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** నల్గొండలోని ఆర్వీ టీవీఎస్ షోరూంలో దసరా–దీపావళి పండుగల సందర్భంగా రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బంపర్ లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్గొండ ఆర్టీవో లావణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్వీ టీవీఎస్ లో వాహనాలు కొనుగోలు చేసిన కస్టమర్ల కోసం ఈ లక్కీ డ్రాను నిర్వహించారు. ముఖ్య అతిథులు లక్కీ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. లావణ్య మాట్లాడుతూ, టీవీఎస్ సంస్థ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోందని, ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డీలర్‌షిప్ యాజమాన్యం పండుగ ఆఫర్లను వినియోగించుకున్న కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. లక్కీ డ్రాలో ముఖ్య బహుమతిగా ఒక టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని ఉంచారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, మేనేజ్‌మెంట్ మరియు కీలక సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.షోరూమ్ యజమాని: చైతన్య రెడ్డి సేల్స్ టీమ్ మేనేజర్ రవితేజ సర్వీస్ టీమ్ మేనేజర్ ఇమ్రాన్ జనరల్ మేనేజర్ మాకమల్ల శివ కుమార్ మేనేజర్: యాదగిరి వీరితో పాటు ఇతర సిబ్బంది మరియు కస్టమర్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ




**చౌటుప్పల్. అక్టోబర్ 31. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో శుక్రవారం చౌటుప్పల్ పోలీస్ శాఖ సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్–2025 కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులకు 2–కే రన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మన్మధ కుమార్, ఎస్ఐ యాదగిరి, ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, ఎస్పై అజయ్ భార్గవ్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్.



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 31( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వడ్డేపల్లి లింగమ్మ, కంకణాలగూడెం గ్రామనికి చెందిన సిరిపంగి నర్సమ్మ వీరు ఇద్దరు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు అనే విషయం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్ అన్నకు తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి ఇద్దరికీ నెల రోజులు సరిపడా మందులు ఇప్పించడం జరిగింది ఈ యొక్క మెడిసిన్ ను ఫౌండేషన్ సభ్యులు వారికి అందించారు ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్, ఓర్సు విజయ్,ఎలిజల శ్రీను,పట్నం బాలకృష్ణ, మహేష్, జనగాం సతీష్, శంకర్, బద్దం రాజు, కదారి రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

**చౌటుప్పల్.అక్టోబర్ 31. ప్రభాత సూర్య** :చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ 41వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్ లు పాల్గొని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వర్గీయ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గరీబ్ హటావో నినాదంతో హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు కల్పించి భూములు ఇచ్చి పేదరిక నిర్మూలన కోసం కృషి చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకే దక్కిందన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్



చెన్నగొనీ అంజయ్య ఁగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మునిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వరుస వర్షాలతో పూర్తిగా దెబ్బ తిన్న పత్తి పంట తీవ్ర ఆందోళనకు గురవుతున్న రైతులు

**నిర్మల్ :** రెండు నెలలుగా వరుస వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బ తినడంతో పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దెబ్బతిన్న పత్తి పంటకు కాసిన కాయలు పత్తి తీసుకుందామనుకునే సమయంలో వర్షాలకు పత్తి వేలాడుతూ కింద పడిపోయి తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు పత్తి రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. భూమిలో విత్తనాలు నాటింది మొదలు రైతులను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి.నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ లో 25,066 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ప్రస్తుతం పత్తి సేకరణ పనులు మొదలు పెట్టాలనుకుంటున్న సమయంలో వరుస వానలకు పత్తి తడుస్తుండగా తాజాగా మొంథా తుపాను ప్రభావంతో పత్తి పంట తడిసి ముద్దయి నేల రాలుతోంది. ఆగస్టు చివరి వారం నుంచి అక్టోబరు 15 వరకు కురిసిన వర్షాలతో పత్తి చెట్ల కాసిన కాయలు అధిక తేమతో నల్లబడి నేలరాలిపోయాయి.సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల మేర దిగుబడులు రావాల్సి ఉండగా ప్రతికూల పరిస్థితుల కారణంగా రెండు నుంచి మూడు క్వింటాళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాపోతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని కౌలు రైతులు పేర్కొంటున్నారు.సీసీఐ కొనుగోలు జరపడంలో ఆలస్యం కావడం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తేమశాతం తగ్గకపోవడంతో మద్దతు ధర దక్కకపోవచ్చని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో తక్కువ ధరకే దళారులకు విక్రయించే పరిస్థితులు దాపరిచాయని రైతులు అన్నారు.

## ముషీరాబాద్ ప్రాంతంలో డీపీసీ శిల్పవల్లి పర్యటన

**హైదరాబాద్ :** సెంట్రల్ జోన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలను సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీమతి కె.శిల్పావల్లి, సందర్శించారు.. ఈ కార్యక్రమంలో లో ఏడీసీపీ ఆనంద్, ఏసీపీ చిక్కడపల్లి రమేష్, ఎస్హెచ్ఓ ముషీరాబాద్ రాంబాబు, డీఐ నదీం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డీసీపీ బృందం భోలకపూర్, బోయిగూడా ప్రాంతాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, స్థానిక నివాసులు, వ్యాపారులతో మాట్లాడారు. “నేను సైతం” సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించడంతో పాటు, వాణిజ్య స్థాపనల్లో భద్రతా చర్యలను తనిఖీ చేశారు. అలాగే, రౌడీ షీటర్ల వివరాలను పరిశీలించి, వారి ప్రస్తుత కార్యకలాపాలను సమీక్షించారు. ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను స్వీకరించి, ఎస్హెచ్ఓను ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సెంట్రల్ జోన్లోని అందరు అధికారులు విజిబుల్ పోలీసింగ్ మరియు కమ్యూనిటీ అవుట్రీచ్ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి ప్రజలతో నేరుగా కలసి మాట్లాడడం, అలాగే వాట్సాప్ కమ్యూనిటీ గ్రూపుల ద్వారా సమన్వయం పెంచుతున్నారని ఆమె పేర్కొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా పరిశ్రమల యజమాన్యం భద్రతా చర్యలు చేపట్టాలి

: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై సమీక్ష.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31** :జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేసే ప్రతి కార్మికుడి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పరిశ్రమల యజమానులు తమ పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని



పరిశ్రమలలో పారిశ్రామిక మ్యాప్, సిబ్బంది పేర్లు, సేఫ్టీ మెజర్మెంట్స్ అన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని క్లస్టర్ సేఫ్టీ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిఎల్ రవీందర్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో రిజర్వేషన్లపై విధించిన పరిమితిని ఎత్తివేయకపోతే నవంబర్ లో పార్లమెంటును ముట్టడిస్తాం

బీసీల పోరాటాలతోనే గల్లీ నుండి ఢిల్లీ వరకు కులగణన జరుగుతుంది

కులగణంకాల ఆధారంగా బీసీల వాటా బీసీలకు ఇవ్వాల్సిందే

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బిసి రిజర్వేషన్లు పెంచేవరకుజాతీయస్థాయిలో ఉద్యమిస్తాం

బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత ఇండియా, ఎన్డీఏ కూటమిలే బాధ్యత తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్రావుల డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 31( ప్రభాత సూర్య ):** సుప్రీంకోర్టు విధించిన బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై 50 పరిమితిని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి పరిమితిని ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు లు డిమాండ్ చేశారు. హైదరాబాదు లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన చేపట్టాలని, ఇదే సమయంలో ఇటు తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్లో కూడా సమగ్ర కులగలను చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామస్ ప్రకారం పెంచాలని తాము చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో కులగరణ జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇటీవల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలోనే సమగ్ర కులగనన చేపడతామని ప్రకటించడం జరిగిందని వారు వెల్లడించారు. అలాగే బీసీ సంఘాలు చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా ఢిల్లీలో పార్లమెంటు ముందు వందల సార్లు ధర్నాలు ర్యాలీలు ముట్టడిలు తదితర తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్రపతి భవన్, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడించామని, దీనితో కేంద్ర ప్రభుత్వం కూడా దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేపడతామని ప్రకటించిందని ఇది వంద శాతం బీసీ సంఘాలు చేసిన పోరాట ఫలితమేనని వారు తెలిపారు. కులగనన చేయడం, బీసీల లెక్క తేల్చడం బీసీల పోరాట పాక్షిక విజయమని, కులగనన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడే, దేశంలో ఉన్న సామాజిక రిజర్వేషన్ల 50 పరిమితులు ఎత్తివేసినప్పుడే



బీసీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలని, 50% పరిమితిని ఎత్తివేయాలని, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాల నే ప్రధాన డిమాండ్ నవంబర్ 25వ తేదీ నుండి జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు సందర్భంగా వేలాది మందితో ఢిల్లీకి తరలి వెళ్లి పార్లమెంటును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత దేశంలో ప్రధాన రాజకీయ కూటములైన ఎన్డీఏ, ఇండియా కూటములే బాధ్యత తీసుకోవాలని, ప్రధాని నరేంద్ర మోడీ, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లను ఢిల్లీలో కలిసి బీసీ రిజర్వేషన్లపై ఒత్తిడి తీసుకువస్తామని వారు తెలిపారు బీసీ డిమాండ్లపై తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, గోవా, చతిస్గడ్, హర్యానా, యూపీ, బీహార్, తమిళనాడు, రాష్ట్రలలో అనేక సభలు సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే బీసీ డిమాండ్లపై కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టి బీసీల ఆకాంక్షలను ఢిల్లీకి వినిపిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్, కేసన శంకర్రావు లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వకాధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర, బీసీ కుల సంఘాల జేఏసీ కోఆర్డినేటర్ శేఖర్ సగర, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహా నాయక్, బీసీ నేతలు గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, యామ మురళి, ఆరూరు వెంకటేశ్వర్లు, మధు యాదవ్, వీరభద్ర చారి, శ్రీనివాసచారి, అనిల్ గౌడ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం: పోలీస్ కమిషనర్.

**గోదావరిఖని:** జాతీయ ఐక్యత దినోత్సవం “రన్ ఫర్ యూనిటీలో” భాగంగా దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బందు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండంపోలీస్ కమిషనరేట్ నుండి రామగుండం మున్సిపల్ ఎ జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమిషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు.కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 10 లక్షల హషీష్ అయిల్ పట్టివేత..

విశాఖ ఏజెన్సీ నుంచి హైదరాబాద్ కు తరలింపు.

సంగారెడ్డి శంకరపల్లి కంది ప్రాంతంలో పట్టివేత.


నిందితుడిపై గతంలో భారీగా కేసులు.




**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31:** విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తయారు చేయబడిన రూ. 10 లక్షల విలువ చేసే 964 గ్రాముల హాషీష్ అయిల్ అక్రమంగాహైదరాబాద్కు తరలిస్తున్న సమయంలో శుక్రవారం సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెట్ టీమ్ పట్టుకున్నారు.గంజాయి, డ్రగ్స్, హాషీష్ అయిల్ లాంటి మాదక ద్రవ్యాలను రవాణ చేస్తున్న పలుమార్లు ఎక్సైజ్, పోలీసులకు పట్టుబడిన ఘటనలు హైదరాబాద్ కాటేదాన్ బృందవన్కాలనీకి చెందిన అనిల్కుమార్ యాదవ్పై ఉన్నాయి.ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ మళ్లీ విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్కు రవాణ చేస్తున్న సమయంలో అనిల్ కుమార్ను సంగారెడ్డి ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ పట్టుకున్నారని మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరికిషన్ తెలిపారు. విశాఖ ఏజెన్సీ నుంచి హాషీష్ అయిల్ హైదరాబాద్కు రవాణ అవుతుందనే పక్కా సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ మెదక్ టీమ్ అక్షయ ఫౌండేషన్ కంది ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు.కంది నుంచి శంకర్పల్లికి వెళ్లె రహదారిలో తనిఖీల్లో హాషీష్ అయిల్ను పట్టుకున్నారు.నిందితుడిని కూడ అరెస్టు చేశారు. ఆతడి వద్ద ఉన్న రూ. 10 లక్షల విలువ చేసే హాషీష్ అయిల్ను స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. హాషీష్ అయిల్ను పట్టుకున్న కేసును ఏఈఎస్ కే. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్ఫోర్స్మెంట్ సీఐలు గాంధీ నాయక్, వీణారెడ్డి,చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, యాదయ్య, దీలిఫ్ కుమార్,కానిస్టేబుళ్లు అలీం, అహ్మతుల్లా ఖరీం, రామరావు నాయక్ , మోహన్, ఉమారాణి, వివేక్, సయ్యద్ మూజామిల్లు పట్టుకున్నారు. హాషీష్ అయిల్ను పట్టుకున్న టీమ్ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

## అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషిచేసిన గొప్ప మహనీయురాలు ఇందిరా గాంధీ

డిసిసి ఉపాధ్యక్షులు -మందు గుల్ల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 31( ప్రభాత సూర్య):** స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక బస్టాండ్ లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశం కోసం గ్రామీణ ప్రాంతాల కోసం భూసంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు భూమిని పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాని అన్నారు. రాజభరణాల రద్దు బ్యాంకుల జాతీయకరణ, ఎస్సీ ఎస్టీల సముద్రరణ కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశంలో అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషిచేసిన గొప్ప మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తిపల్లి యాదయ్య, అందే యాదయ్య యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, గునిగంటి రాజు గౌడ్,బద్దుల యాదగిరి యాదవ్, మాజీ వార్డు మెంబర్ బొమ్మర బోయిన రవికుమార్, బోయ సత్యం, నేనవత్ జలంధర్ నాయక్,బలుగూరి శివ సాగర్, గొల్లూరి నవీన్ సాగర్, చిలువేరు అంజయ్య, ఏపూరి శివయ్య, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సయ్యేద్ జానీ మృతి బాధాకరం

ఆయన భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన విద్యార్థి నాయకుడు సిలివేరు విష్ణు



**మర్రిగూడ అక్టోబర్ 31 ప్రభాత సూర్య** ?? మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన సయ్యేద్ జానీ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు ఆయన శుక్రవారం అనారోగ్యం తో మృతి చెందడం తో కుటుంబ సభ్యులును పరమార్శించి ఆయన భౌతిక కాయనికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానీ మరణించడం బాధగా ఉన్నదని వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని ఆయన అన్నారు అదేవిదంగా కమ్మగూడ గ్రామానికి చెందిన మార్నేని గోవయ్య అనారోగ్యం తో మృతి చెందడం తో ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించారు..ఆయన వెంట . నడిమింటీ శ్రీను, మునుగాల నాగిరెడ్డి, చెక్క రమేష్, ,ఐతరాజు రమేష్, నడిమింటీ రవి, వెంకటేష్, నహీం.సిలివేరు గిరి, బొజ్జనగోని శ్రీకాంత్, సిరికొండ వెంకటయ్య, సిలివేరు సైదులు, షేక్ హైమధ్ పాష, మరియు తదితరులు ఉన్నారు

# అభివృద్ధిని గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఏంటో చూపిస్తామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి రోడ్డు షో నిర్వహించారు. వెంగళ్‌రావునగర్, సోమాజిగూడ జవహర్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. బీఆర్ఎస్ వాళ్లు సెంటిమెంట్‌ను చూపించి గెలిపించాలంటున్నారని, కానీ.. 2007లో పీజేఆర్ మరణించినప్పుడు ఆయన కుటుంబంలోని వ్యక్తిని ఏకగ్రీవం చేద్దామంటే జాన్తానై అంటూ అభ్యర్థిని నిలబెట్టలేదా? అని ప్రశ్నించారు. నాడు చంద్రబాబునాయుడు, బీజేపీ కూడా పీజేఆర్‌పై ఉన్న గౌరవంతో రాజకీయ వైరుధ్యాన్ని పక్కన పెట్టారని, పీజేఆర్ కుటుంబానికి అండగా నిలిచి.. మరణించిన కుటుంబంలో ఏకగ్రీవానికి ప్రయత్నించారని తెలిపారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఈ మంచి సంప్రదాయాన్ని తుంగలో తొక్కి.. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా? అని నిలదీశారు. పీజేఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్.. నేడు సానుభూతి ఓట్లను అడుగుతోందని మండిపడ్డారు.

**కంటోన్మెంట్‌లో రూ.4వేల కోట్లతో పనులు..**

"ఆనాటి సీఎం, మునిసిపల్ శాఖ మంత్రి మీ బస్తీలకు వచ్చారా? మీ సమస్యలను పరిష్కరించారా? పదేళ్లలో ఏనాడైనా సినీ కార్మికులను కలిశారా? పలకరించారా? కనీసం వాళ్ల ఆరోగ్యం దెబ్బతింటే దవాఖానాల్లో మందు వేయాలనే ఆలోచన చేశారా?" అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో సానుభూతి కన్నీళ్ల ముసుగులో గెలవాలని అనుకుంటే.. అక్కడి ప్రజలు అభివృద్ధి కావాలంటూ శ్రీగణేష్‌ను గెలిపించారని తెలిపారు. కంటోన్మెంట్‌లో ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ ఇబ్బందిగా మారిన ఎలివేటెడ్ కారిడార్లను, రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని, రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతం నుంచి ఓట్లు వేయించుకొని సికింద్రాబాద్ నుంచి రెండుసార్లు ఎంపీ, కేంద్ర మంత్రి అయిన కిషన్‌రెడ్డి.. మెట్రోరైలుకు, మూసీనది అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "ఉప ఎన్నిక రాగానే జూబ్లీహిల్స్‌లో కార్పెట్ బాంబింగ్ చేస్తారట! సిగ్గుండాలి.. పాకిస్థాన్ మీద బాంబులు వేయరుగానీ.. జూబ్లీహిల్స్‌లో కార్పెట్ బాంబింగ్ చేయడానికి ఇదేమైనా బీజేపోళ్లా బాబు జాగీరా? ఎవరైనా అభివృద్ధి చేయాలనుకుంటారు. బీజేపీ వాళ్లు బిచ్చమడిగేందుకు వస్తారా?" అంటూ రేవంత్ మండిపడ్డారు. నగరాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, తమకు పుట్టగతులు ఉండవనే ఉద్దేశంతో బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎసలది ఫెవికాల్ బంధమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ చచ్చిపోయి బీజేపీని గెలిపించింది



వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా రాష్ట్రానికి నయా పైసా తీసుకొచ్చారా? అని నిలదీశారు..

**బీఆర్ఎస్‌కు ఓటేస్తే పథకాలు రద్దవుతాయి..**

పేదోళ్ల అండగా నిలబడితేనే రెండుసార్లు కేసీఆర్ సీఎం అయ్యారని, మోదీ మూడుసార్లు ప్రదాని అయ్యారని సీఎం రేవంత్ అన్నారు. కానీ, ఏనాడు పేదలకు రేషన్‌కార్డు, సన్నబియ్యం, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించారా? ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే.. ఆటోవాళ్లను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ బస్సు ఉచితం బంద్ చేయాలంటూ ఆటోల్లో తిరుగుతూ ఫొటోలు దిగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎసకు ఓటేస్తే పిల్లలకు పెడుతున్న సన్నబియ్యం రద్దవుతాయని, పేదోళ్లకు రూ.200 ఉచిత విద్యుత్ బంద్ అవుతుందని, 25 వేల మందికి ఇచ్చిన రేషన్‌కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం రద్దవుతాయని తెలిపారు. కన్నీళ్లతో మోసగించే ప్రయత్నం చేస్తున్నారని, సెంటిమెంట్ ముసుగులో అభివృద్ధిని ఆపుకోవద్దని సూచించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అజరుద్దీన్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తామన్నామని, ఆయన ఓడిపోయినా.. ఆనాటి మాట ప్రకారం ఆయనను మంత్రిని చేసి ప్రచారానికి వచ్చానని గుర్తు చేశారు. 'మీరు ఒక్క ఓటు వేస్తే నవీన్ ఎమ్మెల్యే అవుతారు.. అజరుద్దీన్ మంత్రిగా మీ సమస్యలను పరిష్కరిస్తారు. అజరుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే బీజేపీకి కడుపునొప్పి ఎందుకు? బీఆర్ఎసకు దుఃఖం ఎందుకు? ఓ మైనారిటీ మంత్రిగా.. భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్సీ వహించిన అజరుద్దీన్ మంత్రివర్గంలో ఉండొద్దా?" అని రేవంత్ నిలదీశారు. తమ మంత్రులు ఇక్కడి సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే అభివృద్ధి పనులు ప్రారంభించామని, బీఆర్ఎస్ గెలిస్తే ఆ పనులు నిలిచిపోతాయని అన్నారు.

**మహిళలకు మంత్రి పదవి ఎందుకివ్వలేదు?**

2014 నుంచి 2019 వరకు ఒక్క ఆడబిడ్డకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించలేదని, ఆడబిడ్డలు రాజ్యాన్ని నడపలేరా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. వారు చేసిన మోసానికి సొంత చెల్లెలు ఇల్లిల్లు తిరుగుతోందని, ఇంటి ఆడబిడ్డ కంటతడి పెడుతున్నా కనీసం కనికరం లేదని విమర్శించారు. రూ.వేల కోట్ల ప్రజల సొమ్మును పందికొక్కులా దోచుకొని ఆడిబిడ్డను జైలుకు పంపారని, బయటకు వచ్చాక ఆమెను ఆదుకునే పరిస్థితి కూడా లేదని ధ్వజమెత్తారు. తనను బయటకు గెంటేశారని సొంత ఆడబిడ్డే అంటోందన్నారు. "మీ పిల్లల భవిష్యత్తు కోసం గంజాయి, డ్రగ్స్ నిషేదించాం. కానీ ఫామ్‌హౌజుల్లో గంజాయి, డ్రగ్స్‌తో దొరికితే వాళ్లపై కేసులు పెట్టొద్దంటున్నారు. గంజాయి, డ్రగ్స్‌తో దొరికినవాళ్లు రౌడీలా? పేదల కోసం నిలబడ్డ నవీన్ యాదవ్ రౌడీనా? ఈ పోటీ జూబ్లీహిల్స్‌కు పరిమితం కాదు. రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకొని.. జూబ్లీహిల్స్‌లో ముసుగేసుకొని వస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ అభిమానులు కానోళ్లు ఉంటారా? అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టే బాధ్యత నాది" అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజరుద్దీన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎకరానికి రూ. 10 వేలు

-మొదటిపేజీ తరువాయి

నివేదికలు సిద్ధం చేయాలి. వరదలు తగ్గుముఖం పట్టినందున వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. చెత్తను తొలగించి, శానిటేషన్ చేయాలి. కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు పంపాలి. వరదల వల్ల మరణించినవారి జాబితాలను పారదర్శకంగా ఇచ్చేలా పోలీసు శాఖ వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి నివేదికలు అందించాలి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్టపరిహారం ఇస్తాం. వరదల వల్ల మేకలు, గొర్రెలు మృతి చెందితే రూ.5 వేలు, పెద్ద పశువులు మృత్యువాత పడితే రూ.50 వేలు ఇచ్చేలా పశుసంవర్ధక శాఖ నివేదికలు పంపాలి. పత్తి, వరి చేతికి వచ్చే ముందు నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేలు ఇస్తాం. నీట మునిగిన పంటతోపాటు ఇసుక మేటలు వేసిన ప్రాంతాల బాధిత రైతులకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అవసరాన్ని బట్టి రూ.లక్ష వరకు సాయం చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు అంచనాలు తయారు చేయాలి. ఇల్లు మునిగినవారికి రూ.15 వేలు ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

వరదలకు ఇళ్లు కూలి నిరాశ్రయులైన వారికి ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు జాబితా సిద్ధం చేయాలి. అర్హులకు ప్రభుత్వ స్థలంలో ఇంటి పట్టాలు ఇచ్చే అంశంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలి. వరద ప్రాంతాలపై అన్ని జిల్లాల నుంచి నివేదికలు వచ్చాక మరోసారి సమీక్ష నిర్వహిస్తాం'అని సీఎం తెలిపారు.

**కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

జిల్లా కలెక్టర్లు, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు. వార్షిక నివేదికలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు ఎన్ని క్షేత్రస్థాయి పర్యటనలు చేశారన్న వివరాలు కూడా చూస్తామని చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై నిర్లక్ష్యం వల్లే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావటంలేదని అన్నారు.

ఈ విషయంలో పారదర్శకత లోపం కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బాగా పనిచేసేవారికి ప్రభుత్వం నుంచి ప్రశంసలు కూడా ఉంటాయని తెలిపారు. వరదలపై వెంటనే పూర్తి నివేదికలు పంపిస్తే



కేంద్ర ప్రభుత్వానికి పరిహారం కోసం పంపుతామని, ఇందు కోసం ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. వరద నీటి నిర్వహణపై నీటిపారుదల శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని అసహనం వ్యక్తంచేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**నాలాల కబ్జాదారులపై ఉక్కుపాదం..**

వరంగల్ నగరంలో నాలాల నిర్వహణ సరిగా లేకపోవటం వల్లే తరచూ వరదలు వస్తున్నాయని సీఎం అన్నారు. చెరువులోకి వెళ్లే నాలాలు కబ్జాకు గురైతే ఆ కబ్జాలను తప్పక తొలగించాలని ఆదేశించారు. ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని, పదిమంది కోసం పదివేల ఇళ్లు నీట మునుగుతున్నాయని అన్నారు. జీవితకాలం కష్టపడి సంపాందించుకున్న ఇంటి సామగ్రి, పిల్లల సర్టిఫికెట్లు వంటి కీలక వస్తువులు నీటి పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నాలాల కబ్జాపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అధికారుల కమిటీ వేయాలని ఆదేశించారు.

**కాలనీవాసుల గోడు విన్న సీఎం**

సమ్మయ్యనగర్, పోతననగర్, రంగంపేట కాలనీల్లో పర్యటించిన సీఎం.. బాధితులతో మాట్లాడారు. బాధితులు సీఎంకు తమ సమస్యలు ఏకరువు పెట్టగా.. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వరద నష్టంపై హనుమకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫొటోల ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారం

-మొదటిపేజీ తరువాయి

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు సహచర మంత్రులు (కొండా సురేఖ, సీతక్క మినహా) హాజరయ్యారు. నూతన మంత్రిగా ప్రమాణం చేసిన అజహరుద్దీన్‌ను అభినందించారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్‌తో కలిసి సీఎం, కేబినెట్ సహచరులు గ్రూప్ ఫొటో దిగారు.

**ఏ శాఖ ఇస్తారో..?**

అజహరుద్దీన్‌కు ఏ శాఖ ఇస్తారన్నది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు ఉప ముఖ్యమంత్రి హోదాలో హోం మంత్రిత్వ శాఖను కేటాయించిన నేపథ్యంలో అజహరుద్దీన్‌కు కూడా మంచి అవకాశం లభిస్తుందనే చర్చ జరుగుతోంది. ఆయనకు కూడా హోంశాఖ కేటాయిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మైనారిటీ సంక్షేమంతోపాటు క్రీడాశాఖ అజారుద్దీన్‌కు కేటాయిస్తారని తెలుస్తోంది. శుక్రవారం సాయంత్రానికే అజహరుద్దీన్‌కు శాఖ కేటాయిస్తారని భావించినా వరంగల్ పర్యటన, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్ ఉన్న నేపథ్యంలో సాధ్యం కాలేదు. శనివారం అజహరుద్దీన్‌రీ మంత్రిత్వ శాఖపై స్పష్టత వస్తుందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

**ఏ శాఖ ఇచ్చినా ఓకే: మంత్రి అజహరుద్దీన్**

తనకు మంత్రిగా అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని, ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని రాష్ట్ర మంత్రి అజహరుద్దీన్ వ్యాఖ్యానించారు. మంత్రిగా ప్రమాణం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనను మంత్రిగా చూసినందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషపడుతున్నారని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు సరైనవి కావన్నారు. తన గురించి గూగుల్‌ను అడిగితే తెలుస్తుందని, తన దేశభక్తి గురించి కిషన్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికకు, తనకు మంత్రి పదవి ఇవ్వడానికి ఎలాంటి సంబంధం లేదని, తాను పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నందునే మంత్రి పదవి ఇచ్చారని చెప్పారు.

## మీ తీర్పు తెలంగాణ గోస తీర్చాలి!

-మొదటిపేజీ తరువాయి

భయపడొద్దని, బీఆర్ఎస్ అండగా ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని, కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఈ రెండేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని విమర్శించారు. తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తాం.. అంటూ ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్.. ఒక్క దాన్ని కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఎంతో బాకీ పడిందని, ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలంటూ డబ్బులు ఇస్తే.. తీసుకొని మిగతా డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని చెప్పారు. పేదల ఇళ్లను కూలగొట్టిన బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో స్వర్గం చూపిస్తామంటూ 420 హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెసకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని కేటీఆర్ కోరారు. నియోజకవర్గంలోని నాలుగు లక్షల ఓటర్ల తీర్పు.. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజల గోస తీర్చేలా ఉండాలన్నారు. కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే ఇచ్చిన హామీలు అమలవుతాయని, పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే.. రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని, ప్రజలను పట్టించుకోడని అన్నారు. శుక్రవారం రాత్రి కేటీఆర్ షేక్‌పేటలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావు నోట్లో తలపెడితే వచ్చిన రాష్ట్రానికి నాడు రూ.85 వేల కోట్ల అప్పు ఉండేదని, సంపద పెంచి అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టామని చెప్పారు. కేసీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించే తెలివి ఈ సర్కారుకు లేదన్నారు. రెండేళ్లలో ఈ సర్కారు వల్ల ఒక్కరికైనా మేలు జరిగిందా..? అన్నది ఆలోచించాలని కోరారు. ఓటమి భయంతో కాంగ్రెస్ ఆపద మొక్కులకు పోతున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇన్నాళ్లు గుర్తుకు రాని మైనారిటీల నుంచి సినీ కార్మికుల వరకు అందరికీ ఏదో చేస్తామంటూ మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

**ఆ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి**

జూబ్లీహిల్స్‌లో గోపీనాథ్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారని, దురదృష్టవశాత్తు అనారోగ్య సమస్యలతో మరణించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం మీ ముందుకు వచ్చిందని, ఆ ఇంటి ఆడబిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'మీ జోష్ చూస్తుంటే విజయం మనదే అని తెలుస్తోంది. తేలాల్సింది మెజారిటీ మాత్రమే' అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మళ్లీ కావాలంటే జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.

## మరమ్మతులు లేక రోడ్లు నీళ్లపాలు

-మొదటిపేజీ తరువాయి

రూ.1,543 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు 1,641 కి.మీ. మేర రోడ్డు ఉపరితల భాగం దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. మొత్తం 1,500 ప్రాంతాల్లో రోడ్లకు నష్టం వాటిల్లింది. గత నెలలో కురిసిన అతి భారీ వర్షాలతో మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, వికారాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లకు తీవ్ర నష్టం వాటిల్లగా, తాజా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ తుపానుతో 400 ప్రాంతాల్లో రోడ్లకు నష్టం వాటిల్లినట్టు శుక్రవారం రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వానికి నివేదించింది. 241 కి.మీ. మేర రోడ్ల ఉపరితల తారు పూత కొట్టుకుపోయినట్టు పేర్కొంది. 15 ప్రాంతాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి. 74 కల్వర్టులు, వంతెనలకు నష్టం వాటిల్లింది. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా రోడ్లకు మరమ్మతు చేసేందుకు రూ.9.95 కోట్లు అవసరమవుతాయని, శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు చేసేందుకు రూ.265.43 కోట్లు అవసరమవుతాయని ఆ నివేదికలో పేర్కొంది.

**ఐదేళ్లకోసారి మరమ్మతులు చేయాల్సి ఉన్నా...**

సాధారణంగా రోడ్లకు ప్రతి ఐదేళ్లకోమారు మరమ్మతులు చేయాలి. ఇది భారీ వ్యయంతో కూడుకున్న పని కావటంతో ఎనిమిదేళ్లకోసారైనా చేయాలన్న అభిప్రాయాన్ని ఇండియన్ రోడ్ కాంగ్రెస్ వ్యక్తం చేస్తోంది. కానీ తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఒక్కసారి కూడా రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులు జరగలేదు. మూడేళ్ల క్రితం నాటి ప్రభుత్వం ఆ మేరకు చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనా, ఎన్నికలు ముంచుకురావటంతో అది పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. కొన్ని రోడ్లకే పనులు పరిమితమయ్యాయి. అప్పటికే కాంట్రాక్టర్లకు పాత బకాయిలు రూ.1,000 కోట్లకు పైగా ఉండటం, కొత్తగా నిధులు విడుదల చేయటం కష్టంగా మారటంతో మరమ్మతులు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో గతేడాది, ఈసారి రికార్డు స్థాయి వర్షపాతం నమోదవటంతో రోడ్లకు తీవ్ర నష్టం వాటిల్లింది. మరమ్మతులు జరిగితే, వరద పోటును రోడ్లు కొంతమేర అయినా తట్టుకుంటాయి. అవి లేక తారుపూత బలహీనంగా మారి, అది కొట్టుకుపోయి రోడ్లకు కోత తప్పడం లేదు. ఇప్పటికిప్పుడు రూ.8 వేల కోట్లకుపైగా వ్యయం చేస్తే తప్ప రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే అవకాశం లేదు. ఇంత పెద్ద మొత్తం కేటాయించటం ఖజానాకు కష్టంగా మారింది. భారీ వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుంది. అయితే గతేడాది తెలంగాణలో రోడ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిన కేంద్రం సాయాన్ని మాత్రం విడుదల చేయలేదు. అప్పట్లో భారీ వర్షాలకు జరిగిన నష్టం రూ.2,300 కోట్లుగా అంచనా వేశారు. కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి వెళ్లినా, నిధులు రాలేదు. 20 రోజుల క్రితం ఈ దఫా నష్టాన్ని అంచనా వేసేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన నాలుగు బృందాలు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, వికారాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి తదితర ప్రాంతాలకు వెళ్లి రోడ్లకు జరిగిన నష్టాన్ని పరిశీలించాయి.

# ఏఐలకే తోపు.. ఏజెంటిక్ ఏఐ

సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ(ఏఐ)ది కీలక స్థానం. ఏఐ ప్రవేశంతో ఐటీ, ఐటీఈఎస్, బ్యాంకింగ్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకొంటున్నాయి. ఏఐతో ఉద్యోగాల కోత ఉందన్న విషయాన్ని పక్కనబెడితే, దాని ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలు చాలా ఎక్కువే. ఏఐ రంగంలో ఇప్పటికే చాట్‌జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్‌సీక్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మంచి ఆదరణను చూరగొన్నాయి. అయితే, వీటిని తలదన్నే ఫీచర్లతో ఏఐకి అడ్వాన్స్‌డ్ వెర్షన్‌గా 'ఏజెంటిక్ ఏఐ' వచ్చింది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా వినియోగించుకొనే ఈ అడ్వాన్స్‌డ్ ఏఐ.. సొంతంగా నిర్ణయాలను వెలువరించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది.



**ఏమిటీ ఏజెంటిక్ ఏఐ?**

'ఏజెంటిక్ ఏఐ' అనే పేరు 'ఏజెన్సీ' నుంచి వచ్చింది. ఏజెన్సీలు ఎలాగైతే అప్పగించిన పనులను స్వతంత్రంగా, నిక్కచ్చిగా పూర్తిచేస్తాయో ఈ ఏఐ కూడా అలాగే నిర్వర్తిస్తుంది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా తీసుకొనే ఈ ఏఐ చక్కబెట్టే పనులు 99 శాతం పర్‌ఫెక్షన్‌తో ఉన్నట్టు నిపుణులు చెప్తున్నారు.

**ఏఐకి.. ఏజెంటిక్ ఏఐకి తేడా ఏమిటీ?**

మనం ఏదైనా అంశంపై ప్రశ్న అడిగితే, నెట్‌లోని పలు వెబ్‌సైట్లు, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్ (ఎల్ఎల్ఎం) వంటి డాటాబేస్‌లను ఆధారంగా చేసుకొని సాధారణ ఏఐలు సమాధానాలు ఇస్తాయి. అయితే, ఏజెంటిక్ ఏఐ మాత్రం దీనికి భిన్నంగా పనిచేస్తుంది. ఉదాహరణకు.. ఒక హాస్పిటల్ ఓపీలో 50 మంది రోగులు ఉన్నారని అనుకొంటే? వారి రికార్డులను ఏజెంటిక్ ఏఐలో అప్‌లోడ్ చేసి.. వ్యాధి తీవ్రతను బట్టి రోగులను పంపించాలని ఆదేశాలు ఇస్తే.. ఆ రికార్డులన్నింటినీ అది క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. ఆ తర్వాత వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులను పంపించడమే కాదు.. వారి ట్రీట్మెంట్‌కు అవసరమైన ఔషధాలను, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఏజెంటిక్ ఏఐ వివరిస్తుంది. అంటే ఒకరకంగా ఇది ఓ ఫ్రెండ్లీ ఏజెంట్‌గా వ్యవహరిస్తుంది. మరో ఉదాహరణగా చెప్పాలంటే.. మీ ఫోన్‌లో ఉదయం 6 గంటలకు నిద్రలేచేందుకు అలారం పెట్టుకొన్నారు. 7 గంటలకు ఆలయంలో జరిగే పూజకు అటెండ్ అవ్వాలని నెల కిందటే రిమైండర్ సెట్ చేసుకొన్నారు. మీ ఇంటి ఈఎంఐ పేమెంట్ సైకిల్ డేట్ అదే రోజు ఉంది. ఆఫీసులో సాయంత్రం కొలిగ్స్‌తో డిన్నర్ ఫిక్స్ అయ్యింది. ఇవన్నీ మనకు రిమైండర్‌గా తెలియాలంటే వేర్వేరు యాప్స్ అవసరం. అయితే, ఒకసారి ఏజెంటిక్ ఏఐకి డైలీ షెడ్యూల్ అంటూ కమాండ్ ఇచ్చారంటే, ఆ రోజు షెడ్యూల్‌ను ముందుగానే ఓ లిస్ట్‌గా తయారుచేసి ఎప్పటికప్పుడు మీకు గుర్తు చేస్తుంది. అలాగే, అంతకుముందు రోజు, ఈ రోజు మీరు ఏ ప్రోగ్రామ్‌కు ఎక్కువ సమయం వెచ్చించారు? దీంతో ఏం ప్రయోజనం చేకూరింది? ఇలా అన్ని విషయాలను స్వతంత్రంగా విశ్లేషించి మీకు రిపోర్ట్ అందిస్తుంది. అంటే ఒక విధంగా మీకు డిజిటల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తుంది.

**ఎక్కడెక్కడ వినియోగిస్తున్నారు?**

ఏజెంటిక్ ఏఐ సర్వీసులను ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ తదితర రంగాల్లో ఇప్పటికే విరివిగా వినియోగిస్తున్నారు. డ్రైవర్ రహిత కార్లు, స్మార్ట్ హోమ్స్, పర్సనల్ అసిస్టెంట్స్‌లోనూ ఈ ఏఐ సేవలనే కీలకంగా వాడుతున్నారు.

# ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

న్యూ డిల్లీ :దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో కీలక విషయం వెల్లడైంది.ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు (ప్రతీ కుటుంబంలో) అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15,000 కంటే ఎక్కువ కుటుంబాలపై ఈ సర్వే చేశారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తేలింది. నాలుగు కుటుంబాలకు గానూ మూడు కుటుంబాల్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, కళ్ల మంటలు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు.గత నెల చివరిలో అంటే సెప్టెంబర్ చివరిలో దాదాపు 56 శాతం ఇండ్లలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలను నివేదించగా.. అక్టోబర్ చివరికి ఆ సంఖ్య 75 శాతానికి పెరిగింది. దాదాపు 17 శాతం కుటుంబాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ



మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు. 25 శాతం కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు అనారోగ్య సభ్యులు ఉన్నారు. 33 శాతం కుటుంబాల్లో ఒక వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా.. 25 శాతం కుటుంబాలు మాత్రమే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సర్వేలో తేలింది. రాజధాని అంతటా ఊ3ఔ2 ఫ్లూ ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల కేసుల్లో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. ప్రతి ఒక్కరిలో దీర్ఘకాలిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి లక్షణాలు ఉన్నాయని చెప్పారు. వారు కోలుకునేందుకు కూడా చాలా సమయం పడుతోందని వివరించారు. ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారినే ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు.

# అమెరికా, చైనాల కొత్త ప్రయాణం

న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికా? రెండో అగ్రరాజ్యం చైనా.. ఈ రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ 2.0 పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడు తున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అమెరికా దిగుమతులపైనా సుంకాలు విధిస్తోంది. మరోవైపు అమెరికాకు ఎగమితి చేసే రేర్ ఎర్త్ మినరల్స్‌పై పట్టు బిగిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో ఇరు దేశాల అధినేతలు తాజాగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ కొరియా నగరం బూసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య గురువారం జరిగిన భేటీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రెండు గంటలపాటు ముగిసిన ఈ చర్చలు గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన వాణిజ్య ఉద్రిక్తతలకు కొంత ఊరట తీసుకువచ్చాయి.చైనాపై విధించిన 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌ను 10 శాతానికి తగ్గించారని ట్రంప్ ప్రకటించారు. ఫెంటనిల్ ముడి పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై జిన్ పింగ్ వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమెరికాలో పెరుగుతున్న ఓపియాయిడ్ వ్యసన సంక్షోభానికి పరిష్కారం కోసం ద్వైపాక్షిక సహకారానికి నాంది అని పరిశీలకులు అభిప్రాయపడ్డారుఇక ఇదే సమయంలో అరుదైన ఖనిజాల సరఫరాలో ఇటీవల తలెత్తిన సంక్షోభం ఈ సమావేశంలో పరిష్కారమైంది. ఇరుదేశాలు ఒక సంవత్సర కాలానికి ఎగుమతి?దిగుమతి నిర్బంధాలపై సడలింపు ఇవ్వడానికి అంగీకరించాయి. గతంలో 100 శాతం సుంకాల హెచ్చరికలు అమెరికా నుంచి రావడం, ఇప్పుడు వాటి



ఉపసంహరణ చైనా పరిశ్రమలకు ఉపశమనం తీసుకువచ్చింది. చైనాతో రైతు ఉత్పత్తుల వ్యాపారం మళ్లీ మొదలవుతుందని ట్రంప్ ప్రకటించారు. అమెరికా సోయాబీన్ ఎగుమతులకు చైనా తక్షణ అనుమతి ఇవ్వడంతో మధ్య పశ్చిమ రాష్ట్రాల వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది.ట్రంప్ ప్రకారం, యూరప్ సంక్షోభ పరిష్కారంలో చైనా సహకరించడానికి అంగీకరించింది. ఈ అంశం వాషింగ్టన్?బీజింగ్ సంబంధాలను కేవలం ఆర్థికం దాటి గ్లోబల్ భద్రతా స్థాయి వరకు విస్తరింపజేసే అవకాశముంది. ఈ చరిత్రాత్మక భేటీ ఎయిర్‌పోర్టు పరిధిలో జరగడం ఆశ్చర్యం కలిగించింది. అయితే సమయాభావం కారణంగా తక్షణంగా ఈ వేదికను ఎంచుకున్నట్లు తెలిసింది. షెడ్యూల్ ప్రకారం ట్రంప్ వెళ్లే ముందు చివరి నిమిషంలో భేటీ ఏర్పాటు కావడంతో అది తాత్కాలిక ప్రదేశంలో పూర్తయింది.ప్రసంగంలో ట్రంప్ జిన్ పింగ్‌ను 'తన కాలంలో అత్యంత మేధావి నాయకుడు'గా చిత్రీకరించారు. "10లో 12 మార్కులు ఆయనకు ఇవ్వగలను" అని ఆయన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించాయి.ఈ భేటీతో తాత్కాలిక ఉద్రిక్తత తగ్గినప్పటికీ, పూర్తి వాణిజ్య ఒప్పందానికి మార్గం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా వచ్చే ఏడాది చైనాపై వాణిజ్య విధానాల్లో సడలింపు ఇచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా వెలుగులోకి వచ్చాయి.

## మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు

న్యూఢిల్లీ

దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్–2025ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్–2025ను నిర్వహించారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు.

**రెండేళ్లుగా నిరంతర మేథోయజ్ఞం**

దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

**స్మారక నాణేలు**

ఈ సందర్భంగా మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, ఆర్యసమాజ్ 150 ఏళ్ల సేవలకు సంబంధించిన స్మారక నాణేలను ప్రధాని విడుదల చేశారు.

## ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి




న్యూఢిల్లీ

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌పై నిషేధం విధించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోసారి డిమాండ్ చేశారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకుండా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఒకసారి నిషేధం విధించారని ఆయన వాదించారు. శుక్రవారంనాడిక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల పరిస్థితి తలెత్తడానికి బీజేపీ–ఆర్ఎస్ఎస్ కారణమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. పటేల్ హయాంలో నిషేధం విధిస్తే 2024లో బీజేపీ ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసిందని, ఇప్పుడు మళ్లీ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని అన్నారు. కశ్మీర్ మొత్తాన్ని దేశంలో కలపాలని సర్దార్ పటేల్ కోరుకున్నారని, అందుకు అప్పటి ప్రధాని నెహ్రూ నిరాకరించారని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేసిన క్రమంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

సర్దార్ పటేల్ అప్పట్లో జన్‌సంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షుడు, ఆర్ఎస్ఎస్ నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ఖర్గే ప్రస్తావిస్తూ, మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన పరిస్థితిని ఆర్ఎస్ఎస్ సృష్టించిందని ఆ లేఖలో పటేల్ పేర్కొన్నట్టు తెలిపారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ మధ్య విభేదాలున్నట్టు చిత్రిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరించిందని ఖర్గే తప్పుపట్టారు. అయితే నెహ్రూ, పటేల్ మధ్య చక్కటి సంబంధాలు ఉండేవని, ఇద్దరూ ఒకరినొకరు ప్రశంసించుకునే వారని తెలిపారు.అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి అయితే, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి అని, వీరిద్దరూ గొప్ప నేతలని ఖర్గే కొనియాడారు. పటేల్ ఉక్కు మనిషి అయితే, ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని, ఇద్దరూ దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతకు పాటుపడ్డారని అన్నారు. 'ఇది కాంగ్రెస్ చరిత్ర... కాంగ్రెస్ కంట్రిబ్యూషన్' అని ఖర్గే పేర్కొన్నారు.


**కాంగ్రెస్ నయవంచన.. బీజేపీ**

ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. కాంగ్రెస్ పార్టీ పటేల్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని తప్పుపట్టింది. పటేల్ వారసత్వాన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు ఆర్ఎస్ఎస్‌పై దాడికి ఆయన పేరును వాడుకుంటోందని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. 'ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. ఇండియన్ నాజీ కాంగ్రెస్. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా ఆర్ఎస్ఎస్‌పై నిషేధాన్ని కోర్టు ఎత్తివేసింది. ఆర్ఎస్ఎస్ రాజకీయేతర సంస్థ అని, ఆ సంస్థ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పాల్గొనవచ్చని కోర్టు చెప్పింది. ఇది సహించలేని కాంగ్రెస్ పార్టీ.. పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ, ఎంఐఎంలకు బాసటగా ఉంటూ దేశ సంక్షేమం కోసం పాటుపడుతున్న ఆర్ఎస్ఎస్‌పై విషం చిమ్ముతోంది' అని ఆయన అన్నారు.

## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..

బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయ పోరాటం పై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు. ఇది ఒక చిన్నారికి సంబంధించిన కేసు. ఇది చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేం ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని మేం భావిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమె వివరాలను సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. గత విచారణలో కోర్టు స్పందిస్తూ.. "తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు" అని తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. గతంలో న్యాయస్థానం ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఆరోపించారు. జులై 7 నుంచి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

# రవితేజ స్టామినాకు అసలు పరీక్ష



రేపు సాయంత్రం నుంచి మాస్ జాతర ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. రవితేజ సినిమా విడుదలవుతోందంటే ఓ రేంజ్ హడావిడి కనిపించాలి. కానీ ఇప్పటికైతే ఆ స్థాయి సౌండ్ సోషల్ మీడియాలో వినిపించడం లేదు. ఒక పక్క తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న తుఫాను, ఇంకోవైపు బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్ హంగామా వెరసి మాస్ రాజా మూవీ మీద పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నాయి కానీ మిగిలిన ప్రాంతాల్లో మాస్ జాతర హడావిడి ఆశించిన స్థాయిలో లేదు. ప్రమోషన్ల పరంగా టీమ్ చేసుకున్న ప్లానింగ్ మరీ గొప్ప ఫలితాలు ఇవ్వలేదన్నది వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే రవితేజ స్టామినాకి ఇది అగ్ని పరీక్షే. ఎందుకంటే చేసింది రెగ్యులర్ కమర్షియల్ ఎంటర్ టైనరే అయినా మాస్ జనాలు కన్విన్స్ అయ్యేలా కంటెంట్ ఉంటే ఈజీగా హిట్టు కొట్టొచ్చు. దానికి ధమాకానే మంచి ఉదాహరణ. ఆ సినిమాకు సంగీతం అందించిన భీమ్స్ ఇప్పుడీ మాస్ జాతరకు పని చేసినప్పటికీ ఆ స్థాయి వైరల్ సాంగ్స్ ఇవ్వలేకపోవడం మైనస్ గా నిలిచింది. ట్రైలర్ కొచ్చిన రెస్పాన్స్ కూడా జస్ట్ ఓకే అనిపించుకుంది తప్ప వావ్ కాదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్వయంగా రవితేజనే గతంలో చిరాకు కలిగించాను, ఇది పక్కా హిట్టని హామీ ఇవ్వడం ఫ్యాన్స్ నమ్మకం పెరిగేలా చేసింది. ఇక అసలైన టైం వచ్చేసింది. రేపు సాయంత్రం ఆరు గంటల నుంచే మాస్ జాతర షోలు మొదలైపోతాయి. టాక్ చాలా కీలకం కానుంది. జస్ట్ యావరేజ్ అనిపించుకున్నా రికవరీ చేయడం రవితేజకు మంచి నీళ్లు తాగినంత ఈజీ. లేదూ హిట్టు అనిపించుకుంటే కనీసం రెండు వారాలు మంచి ర్యాంపేజ్ ఉంటుంది.

# ‘తాండవం’ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ‘అఖండ 2: తాండవం. ఈ సినిమా అఖండకు సీక్వెల్‌గా వస్తోంది.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ‘అఖండ 2: తాండవం’ ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని తమన్ సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో రికార్డ్ చేశారు. కాగా ఇప్పుడు బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ ‘అఖండ 2: తాండవం’ కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. ఇప్పటికే వచ్చిన అఖండ బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించగా అఖండ 2 బ్యాగ్రౌండ్ స్కోర్ పై అంచనాలు రెట్టింపవుతున్నాయి.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ‘ది వండర్‌మెంట్ హైదరాబాద్’ మ్యూజిక్ కాన్సర్ట్‌లో ‘పెద్ది’ సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబినేషన్, ఏఆర్ రెహమాన్ సంగీతంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





# 64 ఏళ్ల హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్.. కట్ చేస్తే.. బాక్సాఫీస్ షేక్ చేసిన సినిమా..

ప్రస్తుతం సినీరంగుల ప్రపంచంలో స్టార్ హీరోస్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. ఆరు పదులు, ఏడు పదుల వయసులోనూ అటు సినిమాలు, ఇటు ఫిట్నెస్ విషయంలో కుర్ర హీరోలకు గట్టిపోటి ఇస్తున్నారు. అయితే మీకు తెలుసా.. ? సినియర్ హీరోలకు జతగా యంగ్ హీరోయిన్స్ జతకట్టిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. సినిమా పరిశ్రమలో హీరోహీరోయిన్స్ వయసు వ్యత్యాసం గురించి అప్పుడప్పుడు చర్చ జరుగుతుంది. కొన్నిసార్లు విమర్శలు సైతం వస్తుంటాయి. మరికొన్ని సందర్భాల్లో అదేచిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్‌అవుతుంటాయి. ఇటీవల సికిందర్ సినిమాల సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటించడంపై ఏజే డిఫరెన్స్ అంటూ ట్రోల్స్ జరిగాయి. దీంతో విమర్శలపై గట్టిగానే స్పందించారు సల్మాన్. కానీ గతంలో 64 ఏళ్ల స్టార్ హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్ నటించిన సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకీ ఆ సినిమా పేరెంటీ.. ? నటీనటులు ఎవరో తెలుసుకుందామా. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోహీరోయిన్స్ ఎవరో కాదండి. సూపర్ స్టార్ రజినీకాంత్.. హీరోయిన్ సోనాక్షి సిన్హా, వీరిద్దరి కాంబోలో వచ్చిన సినిమా లింగా. డైరెక్టర్ కె. ఎస్ రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2014లో విడుదలై పాజిటివ్ రివ్యూస్ అందుకుంది. ఇందులో రజనీకాంత్ ద్విపాత్రాభినయం చేశారు. ఈ చిత్రంలో సోనాక్షి సిన్హా, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా సమయంలో రజినీ వయసు 64 సంవత్సరాలు.. కాగా.. సోనాక్షి వయసు కేవలం 27 సంవత్సరాలు కావడం గమనార్హం. అయినప్పటికీ వీరిద్దరి జోడి తెరపై ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పట్లో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం రజినీకాంత్ వయసు 74 సంవత్సరాలు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్నారు. చివరగా కూలీ చిత్రంలో కనిపించారు. డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. నివేదికల ప్రకారం ఈ సినిమాకు రజినీ రూ.150 కోట్లు పారితోషికం తీసుకున్నారు. మరోవైపు ఇప్పుడు జైలర్ 2 చిత్రీకరణంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది మీ హృదయాలను దోచుకుంటుంది



ఇన్నాళ్లు తన కామెడీతో నవ్వించిన ప్రియదర్శి హీరోగా మారి పలు విభిన్న పాత్రల్లో నటిస్తున్నాడు. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన ఆయన ‘మల్లేశం’ తో హీరోగా మారి ‘బలగం’తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. గత కొద్ది కాలంగా హీరోగా రాణిస్తున్న ప్రియదర్శి వరుస హిట్లతో స్టార్ హీరోలకు పోటీగా నిలుస్తున్నాడు. ఇటీవల ‘కోర్టు’ చిత్రంతో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ప్రియదర్శి ‘ప్రేమంటే’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇది ‘థ్రిల్లు ప్రాప్తిరస్తు’ ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది. ఇందులో ప్రియదర్శి సరసన ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. లవ్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాలతో రాబోతున్న ఈ సినిమాకు లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. టీజర్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా టీజర్ నవంబర్ 2న రాబోతున్నట్లు ప్రకటన చేశారు చిత్రబృందం. “ఇది మీకు ప్రేమ, నవ్వులు థ్రిల్స్ కోసం సిద్ధంగా ఉండండి. ఇదిమీ హృదయాలను దోచుకుంటుంది” అని రాసుకొచ్చారు. అలాగే ప్రియదర్శి ఫ్లోర్ క్లీన్ చేస్తున్న మాప్ పట్టుకుని ఉండగా.. ఆనంది కిటికీలు తలుపులు క్లీన్ చేసే స్ప్రే పట్టుకుని కనిపించింది.

# ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ‘కురిసే వాన..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ‘కురిసే వాన..’ పాట ఎలా ఉందో చూస్తే ...’కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..’ అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్ గా ‘కురిసే వాన..’ లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.